క్లుప్తంగా

పరామర్శ



చిక్కాలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ సురేష్‌బాబు

నెల్లిమర్ల: వైఎస్సార్‌సీపీ నెల్లిమర్ల నగర పంచాయతీ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావును ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ డాక్టర్ పీవీవీ సూర్యనారాయణ రాజు గురువారం పరామర్శించారు. సాంబశివరావు తల్లి అప్పయ్యమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఆయనను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరితో పాటు జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు ఉన్నారు.

కుమిలిలో..

పూసపాటిరేగ : మండలంలోని కుమిలి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు పడాల శ్రీధర్ తండ్రి పడాల భాస్కరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని నెల్లిమర్ల శాసనసభ్యుడు బడ్డుకొండ అప్పలనాయుడు పరామర్శించారు. భాస్కరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి. అప్పలనాయుడు, గ్రామ ప్రజాప్రతినిధులు గుజ్జు సురేష్‌రెడ్డి, గాబు సూరప్పన్నరెడ్డి, అల్లాడ రమేష్, తదితరులు వున్నారు.

వార్షిక తనిఖీలు



వార్షిక తనిఖీలు చేస్తున్న ఉపసంచాలకుడు ఆర్‌ఏఎస్ కుమార్

నెల్లిమర్ల: ఉప ఖజానా కార్యాలయంలో గురువారం వార్షిక తనిఖీలు నిర్వహించారు. ఖజానా, ఆడిట్ విభాగం ఉపసంచాలకుడు ఆర్‌ఏఎస్ కుమార్ కార్యాలయానికి సంబంధించిన రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పెన్షనర్లు అందరూ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలే అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.

యూనిఫారాలు, కిట్ల పంపిణీ



ఆశాలకు యూనిఫారాలు, కిట్లు అందజేస్తున్న డీఎంహెచ్‌ఓ ఎస్.భాస్కరరావు

విజయనగరం ఫోర్ట్: ప్రతి ఆశా కార్యకర్త వారి పరిధిలోని జనాభాకు ఆరోగ్య సదుపాయాలు అందించాలని డీఎంహెచ్‌ఓ ఎస్.భాస్కరరావు అన్నారు. గురువారం స్థానిక డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో ఆశ కార్యకర్తలకు రెండు చీరలు, హోమ్ బేస్డ్ యంగ్ చిల్డ్రన్ కేర్ (హెచ్‌బీవైసీ) కిట్లు అందజేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పరిశీలన



ముక్కాంలో అంగన్‌వాడీ కార్యకర్తకు సూచనలు చేస్తున్న రాష్ట్ర పరిశీలకురాలు తోట శ్రీదేవి

భోగాపురం: ఐసీడీఎస్ భోగాపురం ప్రాజెక్ట్ పరిధిలోని గుడివాడ, ముక్కాం, ముంజేరు అంగన్‌వాడీ కేంద్రాలను రాష్ట్ర పరిశీలకురాలు తోట శ్రీదేవి గురువారం పరిశీలించారు. రికార్డులను సక్రమంగా నిర్వహించడంతో పాటు కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పౌష్టికాహార సరుకులను జాప్యం లేకుండా సకాలంలో గర్భిణులు, బాలింతలకు పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు నాగమణి, శాంతిలత, సత్యవతి పాల్గొన్నారు.

పాలనాంశాలపై శిక్షణ



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ అప్పలనాయుడు

విజయనగరం రూరల్: గ్రామ పంచాయతీలో పరిపాలన అంశాలపై స్థానిక ఎంపీడీఓ సమావేశ మందిరంలో గురువారం ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ మామిడి అప్పలనాయుడు మాట్లాడుతూ, పంచాయతీరాజ్ చట్టాన్ని అనుసరించి గ్రామ పంచాయతీల్లో పాలన సాగించాలని సూచించారు. గ్రామసభలు, పంచాయతీ తీర్మానాలు, వసూలు చేయాల్సిన పన్నులు, తనిఖీలు, సెక్షన్లపై పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు అవగాహన అవసరమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గంటా వెంకటరావు, ఈఓపీఆర్డీ డి.తిరుపతినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమ పాలన

- వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు



విజయనగరం: సంక్షేమ పథకాల వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

విజయనగరం: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డితోనే సాధ్యపడుతుందని రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సలహా మండలి డైరెక్టర్ సంగంరెడ్డి బంగారునాయుడు అన్నారు. నగరంలోని 35, 40వ డివిజన్‌లలో వై ఏపీ నీడ్స్ వై జగన్ పేరిట గురువారం కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయా సచివాలయాల్లో గడిచిన నాలుగున్నరేళ్లలో ఆ ప్రాంత ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా బంగారునాయుడు మాట్లాడుతూ, ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలన సాగిస్తున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను నేరుగా ప్రజల చెంతకే అందిస్తూ సుపరిపాలనకు నాంది పలికారన్నారు. మరలా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని గెలిపించినట్లయితే మరింత మందికి లబ్ధి చేకూరే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమాల్లో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు ధనలక్ష్మి, చండక శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పాలన..

భోగాపురం: రాష్ట్ర ప్రగతితో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సుపరిపాలన సాగిస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని గుడివాడలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడివాడ సచివాలయ పరిధిలోని లబ్ధిదారులకు సంక్షేమ పథకాల వల్ల కలిగే లబ్ధిని వివరిస్తూ ఏర్పాటు చేసిన డిస్‌ప్లే బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గుడివాడ సచివాలయ పరిధిలో ఉన్న ప్రజలదంరికీ అభివృద్ధి, పథకాల రూపంలో రూ.24.21 కోట్లు అందజేయడం జరిగిందన్నారు. కోవిడ్ కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాల్లో ఎక్కడా కోత విధించకుండా ప్రతి కుటుంబానికి అండగా నిలిచారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందని కొనియాడారు. ఇంత మంచి పరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో పడాల భానుప్రకాష్, దాసరి చంద్రశేఖర్, లక్ష్మి, మత్స్యశాఖ డైరెక్టర్ నరసింహులు, కర్రోతు వెంకటరమణ, బైరెడ్డి రాజు, పతివాడ రామకృష్ణ, ఎంపీడీఓ అప్పలనాయుడు, ఏపీఓ ఆదిబాబు, ఏపీఎం రమణ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.



భోగాపురం: గుడివాడ సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి

'ఆడుదాం ఆంధ్రా'పై అవగాహన కల్పించాలి

- ఎంపీడీఓ రామారావు

నెల్లిమర్ల: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై అవగాహన కల్పించాలని ఎంపీడీఓ జి. రామారావు అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, పీఈటీ, పీడీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత క్రీడాకారులను వెలికితీయడానికి ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఆయా గ్రామాల్లో 15 సంవత్సరాలు నిండి ఆసక్తి ఉన్న యువతీ, యువకులను కార్యక్రమంలో చేర్పించడానికి అవగాహన కల్పించి, రిజిస్ట్రేషన్ జరిపించాలని సూచించారు. కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో వంటి క్రీడలు గ్రామ, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తామన్నారు. సమావేశంలో ఈఓపీఆర్డీ కె. సింహాద్రి, ఎంఈఓలు యూఎస్‌ఎన్ మూర్తి, ఈవు విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆప్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా దయానంద్



కె. దయానంద్

విజయనగరం అర్బన్: ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా జిల్లాకు చెందిన కె.దయానంద్‌ను పార్టీ నియమించింది. ఈ మేరకు రాష్ట్ర రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జ్ ఆర్.మణినాయుడు గురువారం ప్రకటన విడుదల చేశారు. పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని ఈ సందర్భంగా దయానంద్ తెలిపారు.

కల్యాణ మంటప నిర్మాణానికి శంకుస్థాపన



కల్యాణమంటప నిర్మాణానికి శంకుస్థాపన శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

పూసపాటిరేగ: మండలంలోని కుమిలి గ్రామంలో ఉన్న లక్ష్మీ గణపతి మహాకాళి ద్వాదశ దేవాలయం ప్రాంగణంలో ఎస్‌ఎంఎస్ పరిశ్రమ సమకూర్చిన రూ.కోటీ 50 లక్షలతో కల్యాణ మంటప నిర్మాణానికి ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుమిలి నాలుగు కూడలి సమీపంలో విశాలమైన స్థలంలో ఎస్‌ఎంఎస్ పరిశ్రమ కల్యాణ మంటపం నిర్మాణానికి సహకారం అందించడం సంతోషదాయకమన్నారు. పరిశ్రమ అధినేత రమేష్‌బాబు మాట్లాడుతూ, తమ పరిశ్రమ తరఫున శాశ్వత అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. పూసపాటిరేగ, కొప్పెర్లలో ఇప్పటికే సుమారు 3 కోట్ల రుపాయలతో అదనపు తరగతి గదులు నిర్మించామన్నారు. దేవస్థానం ఈఓ బుద్ద లక్ష్మీనగేష్ మాట్లాడుతూ, కల్యాణ మంటప నిర్మాణానికి దేవదాయ శాఖ నుంచి అనుమతులు త్వరగా తీసుకురావడంలో ఎమ్మెల్యే బడ్డుకొండ కృషి ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి. అప్పలనాయుడు, ఎస్‌ఎంఎస్ పరిశ్రమ ప్రతినిధులు కిరణ్‌కుమార్, గోపాలకృష్ణ, వైస్ ఎంపీపీ ఎన్. సత్యనారాయణరాజు, ప్రజాప్రతినిధులు గుజ్జు సురేష్‌రెడ్డి, గాబు సూరప్పన్నరెడ్డి, మామిడి అప్పయ్యమ్మ, నీలాపు రాజారెడ్డి, ఎన్. శ్రీనివాసరెడ్డి, పరబ్రహ్మానందరెడ్డి, జి.నాగిరెడ్డి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

ఉజ్వల గ్యాస్ కనెక్షన్ల పంపిణీ



లబ్ధిదారులకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు అందజేస్తున్న బీజేపీ తూర్పు మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు

విజయనగరం టౌన్: ప్రధాని మోదీ ఉచితంగా అందిస్తున్న ఉజ్వల గ్యాస్ కనెక్షన్లను బీజేపీ తూర్పు మండల అధ్యక్షుడు కొండల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేశా రు. స్థానిక గ్యాస్ కంపెనీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ, కనెక్షన్లను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నగర విస్తారక్ అనంత్, బీజేపీ నాయకుడు గొలగాన రమేష్ , కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి అందజేత



ఎంఈఓ రాధాకృష్ణకు క్రీడా పరికరాలను అందజేస్తున్న ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు

డెంకాడ: ఆడుకుందా ఆంధ్రా క్రీడా సామగ్రిని మండల విద్యాశాఖాధికారి రాధాకృష్ణకు ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు అందజేశారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యాక్రమంలో క్రికెట్ కిట్‌తో పాటు వాలీబాల్, తదితర క్రీడా సామగ్రిని అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ స్వరూపారాణి, పోలిపల్లి సొసైటీ అధ్యక్షుడు బాలి సత్యనారాయణ, జేసీఎస్ కన్వీనర్ సారిక గౌరి, తదితరులు పాల్గొన్నారు.

తక్షణ సాయం అందించాలి

విజయనగరం పూల్‌బాగ్: తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 30 వేల తక్షణ సాయం అందించాలని ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు ముద్దాడ మధు కోరారు. పట్టణ సమీపంలోని చిల్లపేట, వీటీ అగ్రహారం ప్రాంతాల్లో సంఘ నాయకులు గురువారం పర్యటించి రైతులతో మాట్లాడారు. మూడు రోజులుగా నీటిలో వరి పనలు ఉండిపోవడంతో మొలకలు వచ్చాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ముద్దాడ మధు మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే మిల్లర్లు ద్వారా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు టి. కృష్ణ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

రైతాంగాన్ని ప్రభుత్వమే ఆదుకుంటుంది..

- జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బడ్డుకొండ



డెంకాడ: నగరపుపేట ప్రాంతంలో నేలకొరిగిన వరిని పరిశీలిస్తున్న జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు తదితరులు

డెంకాడ: మిచాంగ్ తుపాను ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకుంటుందని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని చొల్లంగిపేట పంచాయతీ పరిధి నగరపుపేట గ్రామంలో దెబ్బతిన్న వరి పంటను గురువారం పరిశీలించారు. నేలకొరిగిన వరి పంటను, నీటి మునిగిన వరికుప్పలను, తడిచిపోయిన ధాన్యాన్ని పరిశీలించి రైతులను ఓదార్చారు. దెబ్బతిన్న వరిపంట పరిస్థితిపై తమతో ఉన్న జిల్లా వ్యవసాయాధికారి టీవీ రామారావును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రెవెన్యూ గ్రామాలు, ఆర్‌బీకేల పరిధిలో దెబ్బతిన్న పంట వివరాలను సేకరించాలని మండల వ్యవసాయాధికారి పూడి నిర్మల, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బాధిత రైతులకు సాయం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, సర్పంచ్ కోరాడ కనకరాజు, ఎంపీటీసీ సభ్యుడు గుడివాడ కిరణ్, వైఎస్సార్‌సీపీ నాయకులు పులిరాజు, బుజ్జిరాజు, మహంతి నర్సినాయుడు, తొత్తడి శ్రీను, సురేష్‌రెడ్డి, చిట్టిరాజు, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతకు అండగా ఉంటాం..

విజయనగరం రూరల్: మిచాంగ్ తుపాను ప్రభావంతో మండల పరిధిలో పంట నష్టపోయిన అన్నదాతకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎంపీపీ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని పినవేమలి, రాకోడు, జొన్నవలస, మలిచర్ల, తదితర గ్రామాల్లో గురువారం పర్యటించి, తడిసిన వరి కుప్పలు, ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు అండగా నిలుస్తామని.. ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. మండల శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



డెంకాడ: పాడైన పంట వివరాలను జిల్లా వ్యవసాయాధికారి రామారావును అడిగి తెలుసుకుంటున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బడ్డుకొండ



విజయనగరం రూరల్: పినవేమలిలో ధాన్యం కుప్పను పరిశీలిస్తున్న ఎంపీపీ అప్పలనాయుడు

భగవద్గీత శ్లోక పఠన పోటీలకు ఆహ్వానం



భగవద్గీత కంఠస్థ పోటీల ఫ్లెక్సీలు ఆవిష్కరిస్తున్న శ్యామ్‌సుందర్, తదితరులు

విజయనగరం టౌన్: తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మప్రచార పరిషత్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో భగవద్గీత శ్లోక కంఠస్థ పఠన పోటీలను ఈ నెల 17న టీటీడీ కల్యాణ మంటపం ఆవరణలో నిర్వహించనున్నట్లు టీటీడీ ప్రొగ్రామింగ్ కన్వీనర్ జె.శ్యామ్‌సుందర్ తెలిపారు. ఈ మేరకు టీటీడీ ఆవరణలో పోటీలకు సంబంధించిన వాల్ పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి విజయనగరం జిల్లాలో హైందవ సంస్కృతిని పెంపొందించేందుకు, ఆధ్యాత్మికతను నెలకొల్పేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించామన్నారు. 18 రోజుల పాటు రామతీర్థం రామస్వామి దేవాలయం ఆవరణలోను, పార్వతీపురం మన్యం జిల్లాలో తోటపల్లి కోదండరామ వేంకటేశ్వరస్వామి ఆలయంలో భగవద్గీత ప్రవచనాలు నిర్వహిస్తున్నామన్నారు. అదేవిధంగా భగవద్గీత పోటీలకు హాజరయ్యే విద్యార్థులు 94414 61076 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు పి.కుమారస్వామి, ఎస్.రంగారావు, జి.తిరుపతి రావు, తదితరులు పాల్గొన్నారు.

సీతంలో 'చాలెంజ్ వాకింగ్'



చాలెంజ్ వాకింగ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు, వైద్యుడు ఎం.వెంకటేశ్వరరావు

విజయనగరం అర్బన్: సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో భాగంగా పట్టణంలోని గాజులరేగ సీతం ఇంజినీరింగ్ కళాశాలలో '90 నిమిషాల్లో 10 వేల అడుగుల చాలెంజ్ వాకింగ్' పేరుతో గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ సవాళ్లను పరిష్కరించే దిశగా చేపట్టిన కార్యక్రమాన్ని కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు, డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల దినచర్యలో నడక తప్పనిసరి కావాలని సూచించారు. కార్యక్రమంలో గాయత్రి విద్యాపరిషత్ మహిళా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్‌బాబు, సీతం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీవీ రామమూర్తి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం

- ఎంపీపీ బంటుపల్లి



పౌష్టికాహార పదార్థాలను అందజేస్తున్న ఎంపీపీ వాసుదేవరావు, వైస్ ఎంపీపీ తమ్మునాయుడు, తదితరులు

డెంకాడ: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు అన్నారు. మండలంలోని చొల్లంగిపేట గ్రామంలో వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందుతున్న పలు పథకాలు, వాటి ద్వారా కలుగుతున్న లబ్ధిని వివరించారు. అనంతరం లబ్ధిదారులకు పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కోరాడ కనకరాజు, ఎంపీటీసీ సభ్యుడు గుడివాడ కిరణ్, ఎంపీడీఓ స్వరూపారాణి, ఏపీఎం విజయలక్ష్మి, ఏపీఓ వెంకటరమణ, వైద్యాధికారులు, ఐసీడీఎస్, ఇతర అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం కాంతారావు, ఉపాధ్యాయులు

నెల్లిమర్ల రూరల్: గురజాడ వర్ధంతిని పురస్కరించుకుని ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన పద్య పఠన పోటీల్లో ప్రతిభ కనబరిచిన అలుగోలు ఉన్నత పాఠశాల విద్యార్థులను హెచ్‌ఎం కాంతారావు గురువారం అభినందించారు. తొమ్మిదో తరగతి చదువుతున్న హర్షవర్ధన్, ఆరో తరగతి చదువుతున్న భార్గవి పద్య పఠన పోటీల్లో పాల్గొని ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. ఈ నేపథ్యంలో హెచ్‌ఎంతో పాటు సిబ్బంది విద్యార్థులను అభినందించి భవిష్యత్‌లో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు భవాని, దమయంతి, సంగంనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పైడితల్లి ఆలయ ప్రారంభోత్సవం



ఎమ్మెల్యే బడ్డుకొండను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు

నెల్లిమర్ల రూరల్: మండలంలోని గొర్లిపేటలోమ నూతనంగా నిర్మించిన పైడితల్లి ఆలయ ప్రారంభోత్సవాలు గురువారంతో వైభవంగా ముగిశాయి. మూడు రోజుల నుంచి వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన రుత్విక్కులు ప్రత్యేక పూజలు చేశారు. చివరి రోజు యంత్ర ప్రతిష్ఠ, శిఖర కళశ ప్రతిష్ఠ, అష్టదిగ్బంధనం, తదితర కార్యక్రమాలను చేట్టి గోపూజా మహోత్సవాన్ని నిర్వహించారు. అమ్మవారి ఘటాలకు బలిహరణ, సర్వ దర్శనం, నీరాజన, మంత్రపుష్ప ఆశీర్వచనం, తదితర కార్యక్రమాలు చేపట్టారు. ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు మత్స సత్యనారాయణ, తదితరులు ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. అనంతరం దాతలను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ నడుపూరి గౌరి, ఎంపీటీసీ సభ్యురాలు మిరప శాంతికుమారి, నాయకులు పరిసినాయుడు, పిన్నింటి శ్రీను, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

క్రైస్తవ ఆత్మీయ సదస్సుకు తరలిరండి...



క్రైస్తవ ఆత్మీయ సదస్సు కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సంఘమిత్ర ఆర్‌ఎస్.జాన్, తదితరులు

విజయనగరం టౌన్: త్వరలో ఏర్పాటు చేయనున్న క్రైస్తవ ఆత్మీయ సదస్సుకు క్రీస్తు సహోదరులందరూ తరలిరావాలని సిమ్స్ బాప్టిస్ట్ చర్చ్ కార్యదర్శి సంఘమిత్ర ఆర్‌ఎస్.జాన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం సాయంత్రం స్థానిక బాప్టిస్ట్ చర్చి ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో సదస్సు చర్చనీయాంశాల కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ నెల 9వ తేదీ ఉదయం 9 గంటల నుంచి ఎస్‌ఎంబీ చర్చి ఆవరణలో భారీ ఎత్తున ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ మైనార్టీస్ వెల్ఫేర్ డవలప్‌మెంట్ క్రిస్టియన్ అఫైర్స్ సలహాదారు డాక్టర్ ఎం .బాలస్వామి హాజరు కానున్నారన్నారు. అదేవిధంగా ఆ రోజు సాయంత్రం భారీ ర్యాలీ నిర్వహిస్తామని చెప్పారు. సమావేశంలో జిల్లా క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బిషప్ డాక్టర్ కేజే ఫిలోమాన్, రెవరెండ్ వై.ప్రభాకర్, ఆశాజాన్, కృపారావు, టి.శామ్యూల్‌రాజు, సుందరరావు, ఎంఏ నాయుడు, వాణి, డేనీ, తదితరులు పాల్గొన్నారు.